
మార్కాపురం పాతబస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అన్నా రాంబాబు, పార్టీ నాయకులు


వెంగళపల్లిలో మహానేత విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న అన్నా రాంబాబు

వైఎస్సార్ ఆశయాలు కొనసాగిస్తాం


మార్కాపురంలో హాజరైన వైఎస్సార్ అభిమానులు, కార్యకర్తలు


నాగులవరంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళి

- వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా రాంబాబు

మార్కాపురం టౌన్: మహానేత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఊరూవాడా ఘనంగా నిర్వహించారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా రాంబాబు పేర్కొన్నారు. వైఎస్సార్ పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, తూర్పువీధిలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీతో పేదలకు కార్పొరేట్ వైద్యం, ఫీజురీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులకు ఉన్నత విద్య, రైతులకు ఉచిత విద్యుత్ అమలు చేశారని, జలయజ్ఞంలో భాగంగా సాగు, తాగునీటి కోసం ఎన్నో ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తి చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని కొనియాడారు. తండ్రి బాటలోనే వైఎస్ జగన్ సైతం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందారన్నారు. మండలంలోని నాగులవరం గ్రామంలో పార్టీ నాయకుడు చదలవాడ రమణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి అన్నా రాంబాబు నివాళులర్పించారు.

ఆయా కార్యక్రమాల్లో మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీబేగ్, ఏపీ పొల్యూషన్ బోర్డు మాజీ సభ్యులు వెన్నా హనుమారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ షేక్ సలీం, మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి చెంచిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పీఎల్‌పీ యాదవ్, కౌన్సిలర్లు ఎం.శ్రీనివాసులు, గుంటక వనజాక్షి, రోజ్‌లిడియా, నాయకులు నాలి కొండయ్య, బొగ్గరపు శేషయ్య, శ్రీనివాసరెడ్డి, నాగసుధీర్, ఘుత్తారెడ్డి వెంకటరెడ్డి, గౌస్ మొహిద్దీన్, బట్టగిరి తిరుపతిరెడ్డి, సయ్యద్ గఫూర్, రిటైర్డ్ వార్డన్ నజీర్, రఫీ, నల్లబోతుల కొండయ్య, పత్తి రవిచంద్ర, ఎం.మహేశ్వరరెడ్డి, తుమ్మా వెంకటరెడ్డి, కరిముల్లా, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మార్కాపురం మండలంలోని బూపతిపల్లి, రాయవరం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పొదిలి రూరల్: పొదిలి పట్టణంలోని మార్కాపురం అడ్డరోడ్డు, విశ్వనాథపురం, పెద్దబస్టాండ్ చిన్న బస్టాండ్‌తో పాటు, ఏలూరు, ఈగలపాడు, మాదాలవారిపాలెం, బుచ్చనపాలెం ఎస్సీ కాలనీ, కంభాలపాడు, ఉప్పలపాడు గ్రామాల్లో దివంగత వైఎస్సార్‌కు నివాళులర్పించారు. విశ్వనాథపురం సెంటరులో మాజీ కో–ఆప్షన్ మెంబర్ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ నగర పంచాయతీ అధ్యక్షుడు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, అంగన్‌వాడీ వింగ్ సెక్రటరీ ఉడుముల వరలక్ష్మమ్మ, మాజీ ఎంపీపీ కె.నరసింహరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, గొలమారి చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, యక్కలి శేషగిరి, మస్తాన్‌వలి, రబ్బానీ, ఫిరోజ్, నారాయణరెడ్డి, సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పులిగొర్ల శ్రీనివాసరావు, దారం యోగిరెడ్డి, యేబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

కొనకనమిట్ల: వైఎస్సార్ సంక్షేమ పాలనతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కొనియాడారు. కొనకనమిట్లలో మెట్టు అల్లూరురెడ్డి, పునుగోటి కొండారెడ్డి, వేంపాటి తిరుపతిరెడ్డి, యక్కంటి తిరుతిరెడ్డి తదితరులు, కాట్రగుంట పంచాయతీ వెంగళపల్లిలో ఏదుబాటి వెంకటరావు, మోరా చెన్నారెడ్డి, మోరా గురవారెడ్డి, నాయుడుపేటలో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. చినారికట్ల జంక్షన్, పాతపాడు, తువ్వపాడు, మర్రిపాలెం, నాగిరెడ్డిపల్లి, మునగపాడు, వద్దిమడుగు, పేరారెడ్డిపల్లి, పెదారికట్ల గ్రామాల్లో మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షుడు మోరా శంకర్‌రెడ్డి, విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనివాసులు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షురాలు టి.హసీనా తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పొదిలి-మార్కాపురం అడ్డరోడ్డు సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


ఏలూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మండల కన్వీనర్ గుజ్జుల సంజీవరెడ్డి


తర్లుపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ భూలక్ష్మి, మండ పార్టీ అధ్యక్షుడు మురారి


చినారికట్ల జంక్షన్‌లో మహానేతకు నివాళి

చిరస్మరణీయుడు మహానేత వైఎస్సార్


నాగులవరంలో మాట్లాడుతున్న కేపీ నాగార్జునరెడ్డి


హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు

- వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి

అర్ధవీడు: సంక్షేమ పాలనతో మహానేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కొనియాడారు. మండలంలోని నాగులవరంలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేపీ నాగార్జునరెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ చిత్రపటానికి, విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ మరణించి 16 ఏళ్లు కావస్తున్నా ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, వెలిగొండ లాంటి ప్రాజెక్టుల రూపంలో మన మధ్యే ఉన్నారని చెప్పారు. రాజన్న బాటలోనే తనయుడు వైఎస్ జగన్ అడుగులు వేశారని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేద ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో మోసపూరిత హామీలు, ఈవీఎంల మాయాజాలంతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ప్రజావ్యతిరేకత మూటగట్టుకుందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారా తిరిగి రాజ్యాన్ని సాధించుకోవాలని, అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండుగ సావిత్రి, వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు ఏరువ రంగారెడ్డి, ఓబులరావు, సీఆర్‌ఐ మురళి, ఆవుల శ్రీధరరెడ్డి, గొంగటి చెన్నారెడ్డి, ఎంపీపీ వెంకట్రావు, మాజీ ఎంపీపీలు రవికుమార్ యాదవ్, కడప వంశీధర్‌రెడ్డి, బేస్తవారిపేట జెడ్పీటీసీ వెంకటరాజు, స్టేట్ యూత్ వింగ్ సెక్రటరీ నెమలిదిన్నె చెన్నారెడ్డి, రిటైర్డ్ డీఈ వెంకటేశ్వరరెడ్డి, వసంతమ్మ, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, గోపాల్, బాంబేవలి, జిలాని, రబ్బాని, పగడాల శ్రీరంగం, నియోజకవర్గంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అర్ధవీడు బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ మునగాల వసంతమ్మ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘన నివాళులర్పించారు.

కంభం: స్థానిక కందులాపురం కూడలిలో వైఎస్సార్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కంభం, అర్ధవీడు ఎంపీపీలు చేగిరెడ్డి తులశమ్మ, ఎం.వెంకట్రావు, వైఎస్సార్ సీపీ స్టేట్‌యూత్ వింగ్ సెక్రటరీ నెమలిదిన్నె చెన్నారెడ్డి, స్టేట్ మైనారిటీ సెల్ సెక్రటరీ గఫార్ అలీఖాన్, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, సర్పంచులు బత్తులతిరుపాలమ్మ(రజని), పల్నాటి బోడయ్య, రసూల్, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి, సబ్బసాని సాంబశివారెడ్డి, సయ్యద్ ఖాసిం, సలీం, రామ్మూర్తి, నాగరాజు, రఫీ ఆనంద్, హుస్సేన్‌బాషా, ఇబ్రహీం, గురుమూర్తి, సురేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: స్థానిక బేస్తవారిపేట జంక్షన్, బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, చిరంజీవి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెన్నా భాస్కర్‌రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం కన్వీనర్ మల్లెల శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కుంపటి సురేష్, వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, నాయకులు చిరంజీవిరెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.

కొమరోలు: మండల కేంద్రమైన కొమరోలులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు సారె వెంకటనాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ షేక్ మౌలాలి, ఎంపీటీసీ సభ్యులు సుభాని, తిరుపతి, నాయకులు విశ్వరూపం, వెంగయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు. అలాగే కొమరోలులోని రాజన్న భోజనశాలలో ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో దివంగత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాటిచెర్ల ఎంపీటీసీ కామూరి శ్రీనివాసులరెడ్డి, నాయకులు వాసుదేవరెడ్డి, జయరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

రాచర్ల: మండల కేంద్రమైన రాచర్లలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ పాలనా దక్షతను కీర్తించారు. రాచర్ల, రాచర్లఫారం గ్రామాల్లో మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పగడాల దేవి, శ్రీరంగం, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి బైర్ల దేవదాసు, యూత్ అధ్యక్షుడు యల్లా చంద్రశేఖర్, మైనార్టీ సేల్ అధ్యక్షుడు నజీర్ అహమ్మద్, ఎంపీటీసీ నందం రవి, అనుములపల్లె సర్పంచ్ రమేష్, అకవీడు మాజీ సర్పంచ్ సూర పాండురంగారెడ్డి, సాదుల పాపిరెడ్డి, విశ్రాంత తహసీల్దార్ చల్లా వెంకటేశ్వర్లు, నాయకులు పాలుగుళ్ల శివారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: దివంగత సీఎం వైఎస్సార్ ఎప్పటికీ చిరస్మరణీయులని ఎంపీపీ కడప లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక రాచర్ల గేటు సమీపంలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భౌతికంగా వైఎస్సార్ మన మధ్య లేకపోయినప్పటికి ఆయన చేసిన మంచి పనుల రూపంలో ఎప్పటికి చిరస్మరణీయులుగా మిగిలిపోయారన్నారు. అనంతరం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మానం బాలిరెడ్డి, కడప వంశీధరరెడ్డి, బత్తెం ఓబులరావు, డాక్టర్ భూమా నరసింహారెడ్డి, గర్రె చిరంజీవి, పాలుగుళ్ల సుబ్బారెడ్డి, సూరేపల్లె రామకృష్ణ, గోడి వెంకటేశ్వరరెడ్డి, జింకా రమేష్‌యాదవ్, పోలేపల్లె శివ, స్వామిరంగారెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, ఎదురు శ్రీనివాసరెడ్డి, కాతా నరసింహారెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, వెంకటరావు, నాసరి శ్రీను, భాస్కర్‌రెడ్డి, మత్తయ్య, శివకోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గిద్దలూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కొమరోలు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ అమూల్య


గిద్దలూరులో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


కొమరోలు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వెంకటనాయుడు



రాచర్లలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న యేలం మురళీకృష్ణ, పగడాల శ్రీరంగం


కంభంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


బేస్తవారిపేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు


గణేశుని విగ్రహానికి పూజలు చేస్తున్న అన్నా రాంబాబు


తమలపాకుల అలంకరణలో వినాయకుడు

మార్కాపురం/మార్కాపురం టౌన్:

పట్టణంలోని 21వ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన గణేశుడి విగ్రహానికి మంగళవారం మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు షేక్ సలీం, యార్డు మాజీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, నాలి కొండయ్య, కమలాపురి శ్రీనివాస్, పి.విజయలక్ష్మి, బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కోనేటి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమను తమలపాకులు, గరికతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

ఎరువులు అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు


మార్కాపురంలో ఎరువుల స్టాక్ రికార్డులు పరిశీలిస్తున్న సీఐ సుబ్బారావు


రాచర్ల ఎరువుల నిల్వలను తనిఖీ చేస్తున్న ఏఓ మహబుబ్‌బాషా

మార్కాపురం: ఎరువులు అక్రమంగా నిల్వ చేసినా, అధిక ధరలకు అమ్మినా కేసులు నమోదు చేస్తామని సీఐ పి.సుబ్బారావు హెచ్చరించారు. మంగళవారం ఉదయం పట్టణంలోని సుమారు 20 ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఎస్సై సైదుబాబుతో కలిసి తనిఖీ చేశారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని దుకాణదారులకు స్పష్టం చేశారు.

కంభం: పట్టణంలోని మూడు ఎరువుల దుకాణాలను మంగళవారం రాత్రి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీ చేశారు. మన గ్రోమోర్‌లో రికార్డులు అప్డేట్ చేయని కారణంగా 4.5 టన్నుల డీఏపీ ఎరువుల విక్రయాన్ని నిలుపుదల చేశారు. తనిఖీల్లో సీఐ అపర్ణ, తహసీల్దార్ బీఎస్ పాల్, ఏడీఏ బాలాజీనాయక్, ఏఓ మహమ్మద్, విజిలెన్స్ ఏఓ శివ నాగ ప్రసాద్, కానిస్టేబుల్ కృష్ణ, అనిత పాల్గొన్నారు.

రాచర్ల: మండలంలోని అనుములపల్లె, రాచర్ల గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మంగళవారం వ్యవసాయాధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యవసాయాధికారి షేక్.మహబుబ్‌బాష, ఎస్సై పి.కోటేశ్వరరావు పర్యవేక్షణలో రాచర్లలోని రంగస్వామి ట్రేడర్స్, అనుములపల్లెలోని జీవనమూర్తి ట్రేడర్స్ షాపులను పరిశీలించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గిద్దలూరు రూరల్: మండలంలోని నల్లగట్ల, ఎస్.బయనపల్లె, కొంగలవీడు, బ్రాహ్మణపల్లె, మోడంపల్లె, మిట్టమీదిపల్లెలో బుధవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడీఈ వై.శేషగిరిరావు తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని పాండురంగారెడ్డినగర్, ఏబీఎం పాలెం, ఎస్.వి.జే.పాలెం, వినాయక్ నగర్, లైబ్రెరి బజారు, శ్రీరామ్ నగర్, వాసవి అపార్ట్‌మెంట్, ఏరియాలల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌ను నిలిపేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు కారణంగా అంతరాయం కలుగుతోందని ప్రజలు సహకరించాలని కోరారు.

కొమరోలు: మండలంలో ఆర్‌డీఎస్‌ఎస్ పనుల్లో భాగంగా బుధవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. పోసుపల్లె, బెడుసుపల్లె గ్రామాలలో బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

జనసేన కార్యకర్తల అత్యుత్సాహం

గిద్దలూరు రూరల్/కంభం: వైఎస్సార్ వర్ధంతి రోజున మహానేత విగ్రహాల వద్ద జనసేన పార్టీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఫ్లెక్సీలను వైఎస్సార్ విగ్రహాల చుట్టూ కట్టి రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించారు. గిద్దలూరులోని రాచర్ల గేటు సెంటర్, కంభంలోని కందులాపురం సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహాల వద్ద మునుపెన్నడూ లేని విధంగా కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. అయినప్పటికీ వైఎస్సార్ సీపీ శ్రేణులు సంయమనం పాటించడంతో వివాదానికి దారి తీయలేదు. రెండు ప్రాంతాల్లో పరిణామాలను గమనించిన స్థానికులు.. జనసేన కార్యకర్తల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివాదాస్పద ఫ్లెక్సీల ఏర్పాటుకు అధికారులు అడ్డు చెప్పకపోవడం విమర్శలకు తావిచ్చింది.


వైఎస్సార్ విగ్రహానికి ఆనుకుని జనసేన ఫ్లెక్సీలు

నేత్రదానంపై అవగాహన కల్పించాలి

బేస్తవారిపేట: గ్రామాల్లో ప్రజలకు నేత్రదానంపై అవగాహన కల్పించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి టి.కావ్య, ఆప్తమాలజిస్ట్ ఇమ్మడి వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేత్రదానంతో ఇద్దరు అంధులకు కంటి చూపు అందించవచ్చని తెలిపారు. కళ్లను ఎవరైనా దానం చేయవచ్చన్నారు. నేత్రదానం చేసేందుకు సమీపంలోని కంటి బ్యాంక్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.